విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5 శ్రీ సత్యసాయి
ఆదివారం 14 సెప్టెంబర్ 2025

# మానవత్వం పరిమళించిన వేళ..

- కాళ్లు పుచ్చి.. పురుగులు పట్టి..
- దయనీయ పరిస్థితుల్లో.. కదలలేని స్థితిలో ఓ వృద్ధుడి నరకయాతన
- అమ్మా ఆకలి.. అయ్యా ఆకలి..అంటూ కేకలు
- చలించిన ఇంటర్ విద్యార్థుల మనస్సు
- అక్కున చేర్చుకుని..ఆకలి తీర్చి..
- ఆటోలో ఆస్పత్రికి తరలింపు
- విద్యార్థినులను అభినందించిన ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత

అనంతపురం, సెప్టెంబర్ 13 ( అనంత ప్రభ)

ఏడు పదుల వయస్సు దాటిన ఓ వృద్ధుడు..అందరూ ఉండి అనాథగా మారాడు. వయస్సు మీద పడటంతో కుటుంబ సభ్యుల నిరాదరణకు గురయ్యాడు. అనారోగ్యం పట్టిపీడించింది. షుగర్ సహా ఇతర దీర్ఘ కాలిక వ్యాధులు చుట్టుముట్టాయి. ఎలాగోలా అనంతపురం చేరుకున్నాడు. కాళ్లు పుచ్చిపోయి కదల్లేని స్థితిలో ఇక్కడి జెడ్పీ సమీపంలో రోడ్డు పక్కన పడిపోయాడు. నాలుగు రోజులుగా పచ్చి మంచి నీళ్లు కూడా ముట్టుకోలేదు. దానికీ తోడు ఎటువంటి ఆహారం కూడా తీసుకోకపోవడంతో ఆకలితో కేకలు పెట్టడం అటు వెళ్తున్న కె.ఎస్.ఆర్ ఇంటర్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులను కదిలించింది. అతని ఆకలి తీర్చి..ఆటోలో ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు.

శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం పాముదుర్తికి చెందిన సత్యనారాయణ(70) అనంతపురంలోని కె.ఎస్.ఆర్. ఇంటర్ కళాశాల సమీపంలో నాలుగు రోజులుగా దిక్కులేని వాడిగా పడిపోయారు. కదలలేని స్థితిలో ఉన్న అతన్ని అటు, ఇటు వెళ్తున్న ఏ ఒక్కరూ పట్టించుకున్న పాపాన పోలేదు. అయితే కె.ఎస్.ఆర్ ఇంటర్ కళాశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదివే త్రివేణి, కల్యాణి, శిరీష, లల్లీశ్రీ అనే విద్యార్థినులు ముందుకొచ్చి ఆ వృద్ధుడిని ఆటోలో ఆస్పత్రికి తరలించి ప్రాణాపాయం నుంచి తప్పించారు.

కాళ్లు పుచ్చి..పురుగులు పట్టి..

కుటుంబ సభ్యుల నిరాదరణకు గురైన సత్యనారాయణ వయస్సు రీత్యా వచ్చిన దీర్ఘకాలిక వ్యాధులతో పాటు చక్కెర వ్యాధితో బాధపడుతున్నారు. సరైన వైద్యం లేక కాళ్లు పిచ్చిపోయాయి. పురుగులు పట్టి రాలుతున్నాయి. చూడ్డానికే భయంకరమైన పరిస్థితి. ఒకవైపు కాళ్ళ నొప్పి, మరోవైపు కడుపులో ఆకలితో మెలికలు తిరిగిపోతున్నా.. అటువైపు ఎంత మంది రాకపోకలు సాగిస్తున్న సత్యనారాయణను ఏ ఒక్కరూ పట్టించుకోలేదు. చూసిన వారంతా అయ్యో.పాపం అంటూ నిట్టూర్పు వదలడమే గానీ కడుపుకింత



ఆకలి తీర్చిన వారు గానీ, ఆస్పత్రికి తరలించిన వారు గానీ లేకపోయారు.

దేవుడి రూపంలో వచ్చిన విద్యార్థినులు

నాలుగు రోజులుగా కాళ్లు పూర్తిగా పుచ్చి పురుగులు రాలుతున్నా.. విపరీతమైన ఆకలితో కేకలు పెడుతున్న తీరు ఏ ఒక్కరినీ కదిలించలేకపోయాయి. సరిగ్గా ఈ సమయంలోనే అటు వైపు వచ్చిన కె.ఎస్.ఆర్ ఇంటర్ కళాశాల విద్యార్థినులు వృద్ధుడి నరకయాతన చూసి చలించిపోయారు. వెనకా ముందు ఆలోచించలేదు. తమ వద్ద పైసలతో హోటల్ నుంచి టిఫిన్ తెచ్చి అతని ఆకలి తీర్చారు. ఆ తరువాత ఆటోలో పెద్దాసుపత్రికి తరలించారు. అయితే సంతకాలు పెడితేనే చేర్చుకుంటామంటూ అక్కడి సిబ్బంది తెగేసి చెప్పారు. అక్కడ కొంచెం భయపడ్డ విద్యార్థులు ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత దృష్టికి తీసుకెళ్లారు.

ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత చొరవతో వృద్ధుడికి తక్షణ వైద్యం

విద్యార్థినులు వెంటనే ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలతకు విషయం వివరించారు. ఆమె తక్షణం స్పందించి క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్(సీ.ఎం.ఓ) డాక్టర్ కార్తీక్ రెడ్డి, గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్ నిర్మలాదేవిని అప్రమత్తం చేశారు. వృద్ధుడిని క్యాజువాలిటీలో అడ్మిట్ చేయించారు. తక్షణ మెరుగైన వైద్య సేవలు ప్రారంభించేలా చొరవ తీసుకున్నారు. అందుకు విద్యార్థినులతో పాటు ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత, వైద్యులు, నర్సులకు ఆ వృద్ధుడు రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థినులకు ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత అభినందనలు

మానవత్వంతో సకాలంలో వృద్ధుడిని ఆస్పత్రికి ఆటోలో తరలించి ప్రాణాలు కాపాడిన కె.ఎస్.ఆర్ ఇంటర్ విద్యార్థినులు త్రివేణి, కల్యాణి, శిరీష, లల్లీశ్రీని ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత అభినందించారు. ఇంత చిన్న వయసులో సామాజిక స్పృహ కలిగి ఓ వృద్ధుడి ప్రాణాలు కాపాడి అందరికీ ఆదర్శంగా నిలిచారని విద్యార్థినులను ప్రశంసించారు

## వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నీ సెమీ ఫైనల్స్ ఉత్కంఠభరితంగా



ధర్మవరం, సెప్టెంబర్ 13 ( అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలోని ఆర్డీటి మైదానంలో శనివారం రోజు జరిగిన అటల్ బిహారి వాజ్ పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్%-%2 సెమీ ఫైనల్ పోటీలు ఉత్కంఠభరితంగా, హోరాహోరీగా కొనసాగాయి. క్రీడా ప్రియుల సమక్షంలో జరిగిన ఈ రెండు ముఖ్య పోరాటాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి.

మొదటి మ్యాచ్‌లో డ్రాగన్ %-% లెవెన్స్ జట్టు మరియు గొట్లూరు జట్టు తలపడ్డాయి. ఈ పోరును బీరే కేశవ టాస్ వేసి ప్రారంభించారు. టాస్ అనంతరం ఆడిన డ్రాగన్ %-% లెవెన్స్ జట్టు 12 ఓవర్లలో 174 పరుగులు 4 వికెట్లు కోల్పోయి సాధించింది. ప్రత్యర్థిగా బరిలోకి దిగిన గొట్లూరు జట్టు మాత్రం 100 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి పరాజయం పాలైంది. చివరికి డ్రాగన్ %-% లెవెన్స్ జట్టు 74 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో లక్ష్మీ నరసింహ %-% లెవెన్స్ జట్టు మరియు హిందూపూర్ హంటర్స్ జట్టు తలపడ్డాయి. ఈ పోరును బీజేపీ నాయకులు కృష్ణాపురం జమీర్ టాస్ వేసి ప్రారంభించారు. ముందుగా ఆడిన లక్ష్మీ నరసింహ %-% లెవెన్స్ జట్టు 12 ఓవర్లలో 103 పరుగులు 4 వికెట్లు కోల్పోయి నిలిచింది. అయితే ప్రత్యర్థి హిందూపూర్ హంటర్స్ జట్టు కేవలం 7 ఓవర్లలోనే 108 పరుగులు 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఫలితంగా హిందూపూర్ హంటర్స్ జట్టు 8 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది.

ఈ రెండు మ్యాచ్‌లలో విశేష ప్రతిభ కనబరిచిన ఏం. ప్రశాంత్ రెడ్డి (డ్రాగన్ %-% లెవెన్స్) మరియు అయాజ్ (హిందూపూర్ హంటర్స్)లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారాలు దక్కాయి. ఈ జ్ఞాపికలను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప, బీజేపీ నాయకులు కృష్ణాపురం జమీర్ లు అందజేశారు.

ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, పోటీ తత్వం, ఆరోగ్యవంతమైన జీవనశైలి కోసం ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. అటల్ బిహారి వాజ్ పాయ్ స్మారక టోర్నమెంట్ వంటి పోటీలు గ్రామీణ ప్రాంతాల యువత ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప, కోచ్ రాజశేఖర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, శ్యామ్ రావు, బీరే కేశవ ఎర్రజోడు లోకేష్, సొమ్లా నాయక్, జూటూరు వెంకటేష్, పెద్దకోట్ల ఆనంద్, కుంచెపు నారప్ప, తదితరులు పాల్గొన్నారు

## టి.ఎన్.టి.యు.సి అధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆటో డ్రైవర్లు

అనంతపురం, సెప్టెంబర్ 13 ( అనంత ప్రభ)

అనంతపురం ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకం ద్వారా దసరా పండుగ రోజున 15వేల రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం వేదికగా ప్రకటించడంతో టి.ఎన్.టి.యు.సి అనంతపురం జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మీనరసింహులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం ఎదుట ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, దగ్గుపాటి ప్రసాద్ ఫోటోలను పైకెత్తి నృత్యాలు చేస్తూ తమ ఆనందాన్ని వెలుబుచ్చారు. ఈ సందర్భంగా పోతుల లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ నగరంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్ గారికి కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆటో కార్మికులు వినతి పత్రాన్ని సమర్పించి ఆదుకోవాలని కోరడం జరిగిందని, అందుకు లోకేష్ గారు ఆటో కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని, అది కూటమి ప్రభుత్వం నేడు నెరవేర్చడం జరిగిందని తెలిపారు. కార్మికుల కష్టాలను కన్నీళ్లను తుడిచే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కొనియాడారు గత పాలనలో జగన్మోహన్ రెడ్డి పదివేల రూపాయలు కుడిచేత్తో ఇస్తూ, లిక్కర్,డీజిల్,పెట్రోల్ వాటితో ఎడమచేత్తో లాగేసుకోవడం జరిగిందని తెలిపారు. జగన్ పర్యటనలలో కార్మికులు,కర్షకులు వెళితే తమ వాహన చక్రాల కింద తలలు పడిన పట్టించుకోకుండా కర్తశత్వంతో ముందుకు పోవడం దుర్మార్గమని అన్నారు. గత జగన్ పాలనలో ఆర్టిఏ అధికారులు పోలీసులచే అక్రమంగా,అన్యాయంగా ఆటో డ్రైవర్లపై లైసెన్సులు, రికార్డులు సరిగా లేవంటూ కేసులు



బనాయించి ఆటోడ్రైవర్ల జేబులకు చిల్లులు పెట్టడం,వేధించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో 14 నెలలుగా ఆటో డ్రైవర్లు ఆనందంగా తమ జీవితాలను గడపడం జరుగుతుందని అన్నారు. నాసిరకం మద్యం అమ్మి ఆటో డ్రైవర్ల ఆరోగ్యాలను పాడుచేసిన వైసిపి పాలనకు చమరగీతం పాడి, కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించడం ఆటో కార్మికుల అదృష్టంగా భావిస్తున్నామని, థాంక్యూ సీఎం సార్,లోకేష్ సార్, పవన్ కళ్యాణ్ సార్ అంటూ తమ ఆనందాలను ఆటో డ్రైవర్లు పాత్రికేయ మిత్రులతో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేష్, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి.ఎల్.ఎన్.మూర్తి, ఆటో డ్రైవర్లు శబ్రు, రాజు, ఖాసీం, సోము, శ్రీరాములు, చాంద్, షేక్షావలి, గోపి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సమస్యల పరిష్కారమే లక్ష్యం - ఉరవకోడ నూతన మండల కమిటీ ఎన్నిక

ఉరవకొండ, సెప్టెంబర్ 13 ( అనంత ప్రభ)

విద్యార్థి సమస్యల పరిష్కారమే లక్ష్యమని ఏఐ ఎఫ్ డి ఎస్,నాయకులు పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమ వేగుచుక్క అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య మండలం నూతన కమిటీని శనివారం ఉరవకొండ పట్టణంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఏఐ ఎఫ్ డి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందు సిద్దు జిల్లా నాయకుడు తరుణ్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీ.వో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 3000 రూపాయలకు పెంచి మెరుగైనటువంటి వసతులు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని

ఏ ఐ ఎఫ్, డి ఎస్,విద్యార్థి సమస్యల కోసం నిరంతరంగా పోరాడుతుందన్నారు. విద్యార్థి వ్యతిరేక విధానాలను తీసుకొస్తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి రాష్ట్ర విద్యా విధానాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది





అన్నారు. గత వైసిపి ప్రభుత్వం దాన్ని అమలు పరుస్తూ నేడు కూటమి ప్రభుత్వం కూడా దాన్ని నిరాటంకంగా కొనసాగిస్తుందన్నారు. ఈ భగత్ సింగ్ ఆశయం అంతరాలు లేని సమ సమాజ నిర్మాణంలో నిరంతరం కృషి చేస్తామన్నారు. అనంతరం ఉరవకొండ మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుళ్లాయి స్వామి ప్రధాన మధు ఉపాధ్యక్షులుగా సాయి,భాస్కర్ మండల సహాయ కార్యదర్శులుగా మహేష్, వినయ్ పాటుకిరణ్, వంశీ, కార్తీక్, కుమార్, రాకేష్,11మంది మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు

## వర్షపు నీరు వృధా కాకుండా రైతన్నకు ఉపయోగపడే విధంగా పథకాలు అమలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, సెప్టెంబర్ 13 ( అనంత ప్రభ)

వెస్ట్ నరసాపురం పంచాయతీ పరిధిలో నాగులగుడ్డం కొండ ప్రాంతాల్లో వర్షపు నీరు వృధా కాకుండా వాటర్ షెడ్ పథకం ద్వారా చెక్ డ్యాముల నిర్మించి నీటిని నిల్వ ఉంచడంతో చెక్ డాం చుట్టుపక్క రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..ఎన్నికల ప్రచారంలో వెస్ట్ నరసాపురం పంచాయతీలో రైతుల సమస్యలపై పలు విషయాలు సూచనలు ఆనాడు ఎన్నికల ప్రచారంలో రైతులు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేయడం జరిగింది.కూటమి ప్రభుత్వం ఏర్పడినంక వాటర్ షెడ్ పథకం ద్వారా చెక్ డ్యాములు, నీటి కుంటలతో మొన్న కురిసినటువంటి వర్షానికి నిండుకుండలా కనబడుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి



నారా చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల పైన నీటిని ఆదా చేయడంలో నీటిని వృధా చేయనీయకుండా రైతులకు ఉపయోగపడే విధంగా ప్రతి పథకాన్ని అమలు చేస్తూ ముఖ్యమంత్రి ఆలోచనలతో మన శింగనమల నియోజకవర్గం శింగనమల మండలం వెస్ట్ నరసాపురం గ్రామపంచాయతీలో వాటర్ షెడ్ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడే విధంగా చెక్ డాములు నిర్మించడం పై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పేదల ఆరోగ్య భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పేదలను ఆర్థికంగా ఆదుకుంటాం

పుట్టపర్తి, సెప్టెంబర్ 13 ( అనంత ప్రభ)

పేదల ఆరోగ్య భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి నియోజకవర్గానికి సంబంధించిన నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,03,969 ల ఆర్థిక చెక్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. నియోజకవర్గానికి చెందిన ఇరగరాజుపల్లి శకుంతలమ్మా రూ.17150 లు, ఊటకూరు మల్లమ్మ కు రూ.30,323 లు,నల్లమాడ మండలం యర్రవంకపల్లి అన్నం నరసింహులు రూ.51300 ,ఓడి చెరువు మండలం సున్నం పల్లికి చెందిన వంశీకృష్ణ రూ.1,05196 ల ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి చెక్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ల



చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. పేద ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.